ఈనాడు
epaper.eenadu.net

# ప్రజాప్రయోజన ప్రాజెక్టులు చేయాలి




జి.ఎస్.ఎన్.రాజును సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం ప్రతినిధులు

**డెంకాడ, న్యూస్‌టుడే:** యువ పరిశోధకులు సృజనాత్మక ఆలోచనలతో మానవాళికి ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేయాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.ఎస్.ఎన్.రాజు పిలుపునిచ్చారు. జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ అడ్వాన్స్‌మెంట్ సదస్సు ముగింపులో శనివారం పాల్గొన్నారు. ఆయనను కళాశాల యాజమాన్యం సత్కరించింది. సంస్థ కార్యదర్శి కె.శివరామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ టి.హరిబాబు, డాక్టర్ వి.అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

(c) eenadu

Date : 02/11/2025 EditionName : ANDHRA PRADESH
( VIZIANAGARAM ) PageNo : 04

అంధ్రప్రభ

# ఏఐ, ఐఓటీ సాంకేతికతలకు అత్యంత ప్రాచుర్యం

ప్రస్తుత యుగంలో కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు జీవన విధానాన్ని, పరిశ్రమలను, విద్యను సమాజాన్ని పూర్తిగా మారుస్తున్నాయన్నారు.యువ పరిశోధకులు సృజనాత్మక ఆలోచనలతో మానవత్వానికి ఉపయోగపడే ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో నైతిక విలువలు, బాధ్యతా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. అంతేకాకుండా, సంప్రదింపుల నైపుణ్యాలు, ఆత్మ నియంత్రణ, భావోద్వేగ నియంత్రణ, సున్నితత్వం వంటి జీవన నైపుణ్యాలు విజయానికి పునాదులు అవుతాయని ఆయన పేర్కొన్నారు.సదస్సులో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ డాక్టర్ బి శ్రీనివాసరావు జనరేటివ్ ఏఐ అనే అంశంపై తన ఉపన్యాసంలో సృజనాత్మకత కలిగిన ఏఐ సిస్టమ్స్ యొక్క భవిష్యత్ అవకాశాలు, సవాళ్లను వివరించారు. ఐఐటీ ధన్ బాద్ ప్రొఫెసర్ రాజేంద్ర పాముల భవిష్యత్తులో ఏఐ ప్రాధాన్యత అనే అంశంపై మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ , సస్టైనబుల్ టెక్నాలజీ మిళితంపై విశ్లేషణాత్మక దృష్టికోణం అందించారు.సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల నుంచి ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని 65కి పైగా పరిశోధన పత్రాలను ప్రదర్శించారు.ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. అంజి రెడ్డి, డాక్టర్ హరిబాబు తమ్మినేని, జి. ప్రకాశ్ బాబు, డాక్టర్ బి.వి.ఎస్. ఆచార్యులు, కె.వై. వసంత్, విభాగాధిపతులు డా. కె. సుబ్బరామయ్య, డా. సతీష్ పూజారి, డా. రామారావు, డా. రాజేంద్ర, డా. డి. నరేష్, డా. వి. ప్రసాద్, శ్రీ పి.జె. వర్మ, డా. పి.డి. సెలజ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

02/11/2025 | Vijayanagaram | Page : 2
Source : https://epaper.prabhanews.com

విశాలాంధ్ర

## టెక్నాలజీస్ ప్రస్తుత సమాజంలో అత్యంత ప్రాచుర్యం పొందుతున్న సాంకేతికతలు

**విశాలాంధ్ర-డెంకాడ :** లెండి కాలేజీలో ఎసిట్- 2025 ముగింపు సభలో జి.ఎస్.ఎన్. రాజు లెండి ఇంజనీరింగ్ కాలేజీ లో నిర్వహించిన ఎసిట్- 2025 జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. మూడు రోజులపాటు కొనసాగిన ఈ సదస్సులో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని, ఆధునిక సాంకేతికతలపై లోతైన చర్చలు జరిపారు. వాలెడిక్టరీ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా సెంటూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు హాజరై సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత యుగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ ఓ టి) కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు జీవన విధానాన్ని, పరిశ్రమలను, విద్యను మరియు సమాజాన్ని పూర్తిగా మారుస్తున్నాయి" అన్నారు. యువ పరిశోధకులు సృజనాత్మక ఆలోచనలతో మానవత్వానికి ఉపయోగపడే ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో నైతిక విలువలు, బాధ్యతా దృక్పథం కలిగిఉండాలని సూచించారు. అంతేకాకుండా, "సంప్ర దింపుల నైపుణ్యాలు, ఆత్మ నియంత్రణ, భావోద్వేగ నియంత్రణ, సున్నితత్వం వంటి జీవన నైపుణ్యాలు విజయానికి పునాదులు అవుతాయి" ఆయన తెలిపారు. సదస్సులో ప్రధానోపన్యాసకులుగా డా. బి. శ్రీనివాసరావు, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ (ఎస్‌సిఐఎస్), హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, అంశంపై తన ఉపన్యాసంలో సృజనాత్మకత కలిగిన ఏఐ సిస్టమ్స్ యొక్క భవిష్యత్ అవకాశాలు, సవాళ్లను వివరించారు. ప్రొఫెసర్ రాజేంద్ర పాముల, ఐఐటీ ధన్‌బాద్, అంశంపై మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ మరియు సస్టైనబుల్ టెక్నాలజీ మిళితంపై విశ్లేషణాత్మక దృష్టికోణం అందించారు. సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల నుంచి ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని



65కిపైగా పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. సాంకేతిక సెషన్లు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాపులు వంటి విభిన్న కార్యక్రమాలు ఎసిట్-2025ను ఒక సృజనాత్మక వేదికగా నిలిపాయి. ప్రిన్సిపల్ డా. వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా. వి. అంజి రెడ్డి, డా. హరిబాబు తమ్మినేని, జి. ప్రకాశ్ బాబు (డీన్ - ప్లేస్‌మెంట్స్), డా. బి.వి.ఎస్. ఆచార్యులు (డీన్-ఐ క్యూ ఏ సి), కె.వై. వసంత్ (డీన్ -ఐఐసి) విభాగాధిపతులు డా. కె. సుబ్బరామయ్య, డా. సతీష్ పూజారి, డా. రామారావు, డా. రాజేంద్ర, డా. డి. నరేష్, డా. వి. ప్రసాద్, శ్రీ పి.జె. వర్మ, డా. పి.డి. సైలజ తదితరులు పాల్గొన్నారు. ..

Date: 02/11/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/